
దిన పత్రిక
తొలి సమయం
బుధవారం । 8 । జూలై । 2026

## వనపర్తి తిరుమలయ్య గుట్టను పర్యటక కేంద్రం చేయాలి

### ఐక్య వేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్





**తొలి సమయం, వనపర్తి జులై 07**

వనపర్తి జిల్లా కేంద్రం ప్రక్కనే అడవిలో ఏడుకొండల పై వెలిసిన తిరుమలయ్య స్వామి కి ఏడవ తారీఖు ఏడుకొండలు ఎక్కి పూజలు చేస్తున్న వనపర్తి జిల్లా భక్తులు.వచ్చేనెల వనపర్తి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మెగా రెడ్డి గార్లకు తిరుమలయ్య కొండకు ఐదు కోట్ల కేటాయించి పర్యాటక కేంద్రం చేయాలని భక్తుల వినతి.వనపర్తి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రెండు కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే గారు అదే చేత్తో తిరుమలయ్య గుట్టకు కూడా ఐదు కోట్ల నుండి 10 కోట్ల వరకు కేటాయిస్తే వనపర్తి జిల్లాలోని ఒక అపురూపమైన తిరుమల ఏర్పడుతుందని కనుక స్థానిక ఎమ్మెల్యే మేఘ రెడ్డి గారు భక్తుల మనవి విని నిధులు కేటాయించి తిరుమలయ్య గుట్టను పర్యటక కేంద్రం గా ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దితే ఇప్పుడు ఏడవ తారీఖున వస్తున్న వందల మంది రేపు వేల మందితో కళకళలాడుతుందని భక్తులు మరియు అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, టిఆర్ఎస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, అటపా సంగం నాయకులు శ్రీనివాసులు, వెంకటేశ్వర్ రెడ్డి, చందు యాదవ్, బాలరాజు, మరియు భక్తులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న గురవయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్



**తొలి సమయం, ఇల్లందు;జూలై, 07:**

ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు మండల మాజీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకురాలు శ్రీమతి ఖమ్మంపాటి రేణుక మామగారు ఖమ్మంపాటి గురవయ్యను వారి నివాసంలో పరామర్శించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న ఆమె, గురవయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, మాజీ వార్డ్ సభ్యుడు, యువజన నాయకుడు నీలం రాజశేఖర్, గిన్నారపు రాజేష్, ఇల్లందు మండల నాయకుడు పూదూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఏల సమావేశం



**తొలి సమయం, కామేపల్లి; జులై, 07:**

కామేపల్లి మండలం కొత్తలింగాల గ్రామంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి బానోతు హరిప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె పార్టీ బలోపేతం, బూత్ స్థాయిలో కార్యకర్తల సమన్వయం, రానున్న కార్యక్రమాలపై బీఎల్ఏలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా చాటిచెప్పాలని సూచించారు.ఈ సమావేశంలో కామేపల్లి మండలంలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన బీఎల్ఏలు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంబోతు మృతి.. కన్నీటి వీడ్కోలు



**తొలి సమయం, కొమరారం; జూలై, 07:**

ఇల్లందు మండలం, కొమరారం గ్రామానికి చెందిన గ్రామ ఆంబోతు మంగళవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందింది. గత వారం రోజులుగా చికిత్స పొందుతున్నప్పటికీ కోలుకోకపోవడంతో మృతి చెందింది.బొడ్రాయి ప్రతిష్ఠ సందర్భంగా స్వర్గీయ మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో గ్రామానికి తీసుకొచ్చిన ఈ ఆంబోతును గ్రామస్తులు ఎంతో ప్రేమగా పెంచుకున్నారు. దీంతో దాని మృతి గ్రామ ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది.గ్రామస్తులు బ్యాండ్ మేళం, డోలు వాయిద్యాలు, డీజే సౌండ్‌తో ఆంబోతుకు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భారీ ఊరేగింపుగా అంతిమయాత్ర నిర్వహించి కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు, యువకులు, వివిధ తండాలు, కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే మా ప్రభుత్వ బాధ్యత: డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి







**తొలి సమయం, వనపర్తి జులై 07**

తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు 110 లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత.వనపర్తి జిల్లా కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి 110లబ్ధిదారులకు 38,84,200/-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం అని అన్నారు.సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల లబ్ధిదారులకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ప్రభుత్వ భరోసాకు ప్రతీక అని అన్నారు.ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతోంది అని అన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడా నికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.పేద ప్రజలకు న్యాయం చేయడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్నాం అని అన్నారు.ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండే తెలంగాణ నిర్మాణానికి అందరం కలిసి కృషి చేద్దాం అని అన్నారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్ ,వనపర్తి జిల్లామాజీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, జిల్లామాజీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ చంద్రశేఖర్, వనపర్తి మండల్ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సహదేవుడు, కౌన్సిలర్ పీతంబర్ నాయక్,గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరహరి, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు నారాయణ, ఖిల్లా గణపురం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు విజయ్ కుమార్, వనపర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అనిష్ ,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్,శ్రీరంగాపురం మండల యూత్ కాంగ్రెస్ గంగాధర్, శ్రీరంగాపురం సర్పంచ్ మద్దిలేటి , అయ్యవారిపల్లె సర్పంచ్ కురుమన్న,సీనియర్ నాయకులు మన్యం యాదవ్, యాదయ్య,ఎల్ల స్వామి, శ్రీనివాస్ గౌడ్,హరిబాబు రెడ్డి, కృపాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,ద్వారాపోగు విజయ్ బాబు, నందిమల్ల రామ్,యుగంధర్ రెడ్డి, రామ్ జీ నాయక్, దామోదర్ రెడ్డి,సురేష్, బాల్ రాజు, గోవర్ధన్, బొట్టు శీను, రాములు, కిరణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామసముద్రం చెరువు మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

### గుర్తూరు-సొమారం 1600 ఎకరాల ఆయకట్టుకు జీవనాధారం

### -- అధికారులకు ఆదేశాలు జారీచేసిన ఎమ్మెల్యే...మామిడాల యశస్విని రెడ్డి



**తొలి సమయం-తొర్రూరు జూలై 07**

పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలం గుర్తూరు గ్రామ పరిధిలో ఉన్న రామసముద్రం చెరువు ను పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు చెరువు మత్తడి గండి, చెరువు కట్ట, నాలుగు తూముల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి మరమ్మత్తు పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గుర్తూరు-సొమారం గ్రామాల పరిధిలోని సుమారు1,600 ఎకరాల ఆయకట్టుకు జీవనాధారంగా ఉన్న రామసముద్రం చెరువు రైతుల వ్యవసాయానికి అత్యంత కీలకమైందని అన్నారు. ప్రస్తుతం చెరువులో ఏర్పడిన మత్తడి గండి, చెరువు కట్ట దెబ్బతినడం, నాలుగు తూములు మరమ్మత్తుల అవసరమైన స్థితిలో ఉన్నాయని తెలిపారు. వీటిని అత్యవసరంగా పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు.మత్తడి గండిని వెంటనే పూడ్చడంతో పాటు, చెరువు కట్టను బలోపేతం చేసి నాలుగు తూముల మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమములో స్థానిక నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జూరాల కార్య నిర్వాహక అధికారి కేశవ రావును సన్మానించిన మాజీ జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్



**తొలి సమయం శ్రీరంగాపూర్ జులై 7**

పెబ్బేరు పట్టణంలో ని జూరాల ప్రాజెక్ట్ ఇ ఇ అయిన కేశవ రావు. పదవి బదిలీ మరియు పదవి ఉన్నతిగా ఎస్ ఇ గా బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమంలో భాగంగా వారిని శ్రీరంగాపూర్ మండల్ మాజీ జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్. శాలువా మరియు పూల మాల తో అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎం డి ఇమ్రాన్, లక్ష్మణ్, అనిల్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టి నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును కాపాడాలి

### తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ




**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జూలై7:**

తెలంగాణ రాష్ట్రంలో గత మూడు నెలల నుండి ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ జరుగుతున్న సందర్భంలో రాజకీయ పార్టీల కార్యకర్తలు, పౌర సమాజం, యువజన సంఘాలు, విశ్రాంత ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు, సామాజిక చైతన్య సంస్థలు, వేదికలు, వాకర్ సంఘాలు, అత్యంత జాగ్రత్తతో 18 సంవత్సరాల పైబడిన యువతీ యువకుల నుండి అత్యంత వృద్ధులైన వారి ఓట్లను కాపాడవలసిన బాధ్యతను గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్బులో ఎస్ ఐ ఆర్ సమస్యలపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ధనవంతులు ఓటు హక్కును ఉపయోగిస్తారని కేవలం పేద వర్గాలు మాత్రమే ప్రభుత్వాల తలరాతలు నిర్ణయిస్తారని అలాంటి ఓట్లు జాబితా నుండి గల్లంతు కాకూడదని అన్నారు. సంక్లిష్టమైన ఓటర్ నమోదు ఫారం నింపే అవగాహన లేని ఓటర్లు అత్యధికంగా ఉన్న విషయాన్ని ఎలక్షన్ కమిషన్ అధికారులు, నియోజకవర్గ స్థాయి ఎన్నికల అధికారులు గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షులు పుల్లూరు6సుధాకర్ మాట్లాడుతూ ఓటరు చైతన్యం లేకపోవడం వల్ల జరిగే అనర్థాలు అవకతవకలు చోటు చేసుకుంటాయని పౌర సమాజం జాగ్రత్తగా సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థలను రాజ్యాంగ హక్కులను కాపాడడానికి అన్ని పౌర సంఘాలు చైతన్యంతో నిబద్ధతతో కృషిచేయాలని అన్నారు. బోగస్ ఓట్ల తొలగింపు ఒకే వ్యక్తికి రెండు లేదా మూడు ప్రదేశాలలో ఉన్న ఓట్ల తొలగింపు లాంటివి చేసినప్పటికీ వాస్తవిక ఓటర్లకు అన్యాయం జరగకూడదని ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడకూడదని అందులో పౌర సమాజమే ప్రముఖ పాత్ర పోషించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బొమ్మినేని పాపిరెడ్డి, బి.సి ముస్లిం అసోసియేషన్ నాయకులు డాక్టర్ రాజ్ మహ్మద్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు వీరమల్ల బాబురావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, శాంతి సంఘం నాయకులు దొమ్మాట ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి సమష్టి కృషి అవసరం

### - హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్, జూలై 5:**

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు, మీడియా యాజమాన్యాలు, పాత్రికేయ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని హైబిట్స్ లో గల తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియం రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.నిజాయితీ, నిబద్ధతతో వార్తలను ప్రజలకు అందించే పాత్రికేయుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, గృహ వసతి, పెన్షన్, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని కోరారు.రైల్వే పాసుల పునరుద్ధరణ అంశాన్ని మళ్లీ కేంద్రం దృష్టికి తీసుకెళ్తా...జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ పాసుల పునరుద్ధరణ అంశాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హామీ ఇచ్చారు. రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ అంశాన్ని గతంలోనూ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే పాసుల సౌకర్యాన్ని పునరుద్ధరించాలని మరోసారి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి వృత్తిపరమైన సౌకర్యాల కోసం తనవంతు కృషి కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు తమ సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంఘటితంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీజెఏ అడ్వయిజరి కమిటీ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ... టి జే ఏ ను ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని, అన్ని జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీలు వేశామని, డిఎంఏసీ. కమిటీలు జిల్లాలో టి జే ఏ సభ్యత్వం పెంచాలన్నారు. టి జే ఏ ను ప్రభుత్వం గుర్తించినందుకు ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్ యూ జే (ఐ) కృషి చేస్తుందని ఎన్ యూ జే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ అన్నారు. జర్నలిస్ట్ రైల్వే పాస్ ల గురించి పలుమార్లు కేంద్రం మంత్రుల దృష్టికి తీసుకెళ్ళాం అన్నారు. టి జే ఏ అక్రిడిటేషన్ జిల్లా కమిటీలకు పలు సూచనలు చేసారు. టి జే ఏ కు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు సీఎం.రేవంత్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, టి జే ఏ కు ప్రభుత్వ గుర్తింపు కోసం సహకారం అంధుబచిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కు కృతజ్ఞతలు తెలిపారు.టి జే ఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు మాట్లాడుతూ... రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ వచ్చేలా చేస్తున్నాం అన్నారు. సమిష్టి కృషి వల్ల ప్రభుత్వం టి జే ఏ ను గుర్తించిందన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై తమ దృష్టికి తేవాలన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీల సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజమోద్దీన్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి ఉంటుందన్నారు. తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్. ఏ ఎస్ రావు జర్నలిస్తుల సంక్షేమం పై మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్ యూ జే (ఐ )కార్యవర్గ సభ్యుడు ధన్నారపు రాజలింగం, టిజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, టి జేఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఖాసీం, కార్యదర్శి నాగస్వామి, కోశాధికారి ఖలీల్ అహ్మద్, టి జే ఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, పలు జిల్లాల డిస్ట్రిక్ట్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

తొలి సమయం

బుధవారం । 8 । జూలై । 2026

## వివిధ కేసులలో సీజ్ చేయబడిన రూ. 64.24 లక్షల విలువైన 128.496 కిలోల డ్రై గంజాయి దగ్ధం



తొలి సమయం మహబూబాబాద్ జూలై 7

ఈగల్ ' ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన ఎన్డీపీఎస్ చట్టం కింద ఉన్న కేసులకు సంబంధించిన భారీ పరిమాణంలోని డ్రై గంజాయిని ఈరోజు చట్టప్రకారం పూర్తిగా దగ్ధం చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సమావేశం నిర్వహించి, గౌరవ న్యాయస్థాన అనుమతితో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న సుమారు రూ. 64,24,800/- విలువ గల 128.496 కిలోల పొడి గంజాయిని నిబంధనల ప్రకారం పూర్తిగా నాశనం చేశారు. మహబూబాబాద్ డీఎస్పీ గండ్రాతి మోహన్, సీఐ సత్యనారాయణ మరియు వారి పోలీస్ బృందం ఆధ్వర్యంలో ఈ మాదక ద్రవ్యాలను నిర్దేశిత వరంగల్ కాకతీయ మెడి వేస్ట్ యూనిట్ లో ప్రత్యేక యంత్రాల ద్వారా పూర్తిగా దగ్ధం చేసి నాశనం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ గండ్రాతి మోహన్, సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ డా. శబరీష్ గారి ఆదేశాల ప్రకారం మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, మరియు వినియోగంపై జిల్లా పోలీస్ శాఖ అత్యంత కఠినమైన చర్యలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును బాగుచేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో గంజాయి సాగు చేసినా, రవాణా చేసినా, లేదా విక్రయాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన శిక్షలు మరియు పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల సరఫరాకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని అధికారులు కోరారు.

## మోడల్ కళాశాల గర్ల్స్ హాస్టల్లో దుప్పట్ల పంపిణీ



తొలి సమయం పెబ్బేరు జూలై 7

తెలంగాణ మోడల్ కళాశాల పెబ్బేర్ గర్ల్స్ హాస్టల్ లో ఈరోజు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెబ్బేర్ మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం మోడల్ కళాశాలలో అందిస్తున్న ఉచిత నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఇతర సదుపాయాలను సద్వినియోగం చేసుకుని మంచిగా చదివి కళాశాలకు పేరు తీసుకురావాలని కోరారు కోరారు. ఈ కార్యక్రమంలో మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తూర్పింటి నరేశ్ కుమార్ గర్ల్స్ హాస్టల్ కేర్ టేకర్ ప్రసన్న, అధ్యాపకులు గంగాధర్ పిడి కమలాకర్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థిని భావన కార్తీకను అభినందించిన డీజీపీ సీవీ ఆనంద్



తొలిసమయం, కొత్తగూడెం, జూలై 7 :

భద్రాద్రి జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గరిడేపల్లి రవికుమార్ కుమార్తె గరిడేపల్లి భావన కార్తీకను అభి నందించారు. పాల్వంచలోని శ్రీ విద్యా స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న భావన కార్తీక, రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ పోటీల్లో పిస్టల్ విభాగంలో ప్రతిభ కనబర్చి సౌత్ జోన్ పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా డీజీపీ ఆమెను అభినంది స్తూ, జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐజీ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ సూపర్ మార్కెట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

### డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి



తొలి సమయం పెబ్బేరు జులై 7

పెబ్బేరు మున్సిపాలిటీ. పరిధిలోనిబునాదిపురం గ్రామానికి చెందిన శివరాజ్ యాదవ్ గారు, 2 రోజుల క్రితం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రారంభించిన పి ఎస్ ఆర్ సూపర్ మార్కెట్‌ను నేడు పెబ్బేరు పర్యటన లోవున్న వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘా రెడ్డి గారు. వనపర్తి డీసీసీ అధ్యక్షులుశివసేన రెడ్డి గారుసూపర్ మార్కెట్ యజమాని శివరాజ్ యాదవ్ గారిని ప్రత్యేకంగాఅభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులు వినియోగ దారులకు అందించి తాము ఎంచుకున్న రంగం లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, బునాదీపురం కాంటెస్టెడ్ సర్పంచ్ వనం మల్లేష్ యాదవ్, నాయకులు నరసింహ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం హక్కుల పరిరక్షణలో అనేక విజయాలు సాధించించి..

### - డబ్ల్యూజేఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాణా రజ్జు భయ్యా

తొలి సమయం డెస్క్ హైదరాబాద్




(టీజేఏ) తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పర లక్ష్మణ్ ఆధ్వర్యంలో గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమము పరిరక్షణ గుత్తి గౌరవం కోసం అనేక పోరాడి విజయాలు సాధించిందనితెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా () తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాణా రజ్జు భయ్యా ఆత్మీయ అతిథిగా పాల్గొని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, . జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ ప్రతి సందర్భంలో అండగా నిలిచిన ఉద్యమ నాయకుడు ఉప్పర లక్ష్మణ్ అని ప్రశంసించారు. ముఖ్య అతిథిగా వచ్చిన పెద్దలు దత్తాత్రేయ వారు గవర్నర్ గా ఉన్న సందర్భంలో మన కుటుంబాల సంక్షేమం మరియు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో ముఖ్యమంత్రిలకు లేఖలు రాస్తూ మనకు పలుమార్లు సంఘీభావాన్ని తెలిపినటువంటి సందర్భాలను గుర్తు చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేసే ఈ సమావేశం అత్యంత కీలకమైందన్నారు. జర్నలిస్టుల ఐక్యతను మరింత బలోపేతం చేసే వేదికగా ఈ సమావేశం నిలవాలని ఆకాంక్షించారు. ఇటీవల అక్రిడిటేషన్ కమిటీలలో జిల్లా సభ్యులుగా ఎన్నికైన వారందరికీ, అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొత్త బాధ్యతలు చేపట్టిన నాయకులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించి ప్రతి అర్హుడైన జర్నలిస్టుకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, హౌసింగ్, బీమా, పెన్షన్, వెల్ఫేర్ ఫండ్, ప్రమాద బీమా, విద్యా సహాయం, అత్యవసర వైద్య సహాయం వంటి సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అందేలా ప్రభుత్వం ముందు ఉమ్మడిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాల్లో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని, సంబంధిత అధికారులతో నిరంతర సమన్వయం ద్వారా త్వరితగతిన పరిష్కరించే దిశగా టీజేఏ డబ్ల్యూ జే ఐ సంయుక్త నాయకత్వంలో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంబంధాల అధికారులు (డీపీఆర్‌వోలు), జిల్లా యంత్రాంగం, ఇతర ప్రభుత్వ శాఖలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ జర్నలిస్టుల వృత్తి గౌరవాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని సూచించారు. అదే సమయంలో జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగితే సంఘం ఐక్యంగా స్పందించి పోరాడేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు.

నేటి డిజిటల్ యుగంలో యువ జర్నలిస్టులకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఫ్యాక్ట్ చెకింగ్, డిజిటల్ మీడియా వినియోగం, నైతిక విలువల పరి రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉం దన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా () మరియు తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో పరస్పర సమన్వయంతో కలిసి పనిచేస్తూ జర్నలి స్టుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం ఐక్య కార్యా చరణ కొనసాగించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి ఉద్యమానికి తెలంగాణ రాష్ట్ర నాయకత్వం సంపూర్ణ మద్దతు అందిస్తుందని, జర్నలిస్టుల ఐక్యతే వారి అతిపెద్ద బలమని రాణా రజ్జు భయ్యా స్పష్టం చేశారు.

## సర్ కార్యక్రమంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే మెగా రెడ్డి



తొలి సమయం పెబ్బేరు జూలై 7

గ్రామాల్లో పండగ వాతావరణంలో సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డిపిలుపునిచ్చారు. మంగళవారం పెబ్బేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పెబ్బేరు మండలం, శ్రీరంగాపురం మండలానికి చెందిన బిఎల్ఏ-2 అవగాహన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ఎన్నికల పరంగా అత్యంత కీలకమైనదని, ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త దీనిని అత్యంత బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఈ కార్యక్రమం ఒక పండుగలా జరిగేలా ప్రజలను భాగస్వాములను చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవలం బిఎల్ఏ,లు మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, వార్డు సభ్యులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ తారతమ్యం లేకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమగ్ర ఓటరు జాబితా సవరణకు ఇంకా కేవలం 20 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని గుర్తు చేసిన వారు, ఈరోజు నుంచే ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి ప్రతి అర్హుడి వద్ద సర్ దరఖాస్తులు నమోదు చేయించాలని సూచించారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. ఒక్క అర్హుడి ఓటు కూడా జాబితాలో చేరకుండా మిగిలిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలనికోరారు. ప్రభుత్వం మనదే కదా అనే ఓవర్ కాన్ఫిడెన్స్ తో నిర్లక్ష్యం చేయకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, సీరియస్‌గా నిర్వహిస్తోందని, ఇందులో నిర్లక్ష్యం వహించే వారికి పార్టీపరంగా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీలు దొంగ ఓట్లను నమోదు చేయించేందుకు ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని, అలాంటి ప్రతి ప్రయత్నాన్ని అప్రమత్తంగా అడ్డుకోవాలని సూచించారు. వారికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన ఓటును మనం కాపాడుకుంటూనే మన కుటుంబ సభ్యులు, మన గ్రామ ప్రజలు, కాంగ్రెస్ అనుకూల ఓటర్ల ఓట్లను కూడా పరిరక్షించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి పెబ్బేరు మున్సిపాలిటీ, మరియు పెబ్బేరు, శ్రీ రంగాపురం మండలంలో సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఎల్ఏ,లు డీసీసీ ఉపాధ్యాక్షులు సాయిచరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్,లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### - పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి శాసన సభ్యురాలు

### - శాంతిభద్రతలపై ఇరువురి చర్చ



తొలి సమయం-తొర్రూరు జూలై 07

వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్వేతా రెడ్డి, ఐపీఎస్ ను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పోలీస్ కమిషనర్‌కు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు చేపట్టనున్న చర్యలు విజయవంతం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన శాంతిభద్రతల అంశాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సహకారం కొనసాగాలని వారు కోరారు. దీనికి స్పందిస్తూ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందించాలి

### జిల్లా అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి

### దిశ కమిటీ చైర్మన్, పార్లమెంటు సభ్యుడు పోరిక బలరామ్ నాయక్, అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### అధికారులు నిబద్ధతతో పనిచేయాలి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

### పంట మార్పిడి, స్వయం సహాయక బృందాల చేత డ్రోన్ల ద్వారా నానో యూరియాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ, నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలుజిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్




తొలి సమయం మరిపెడ జూలై 7

కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో దిశ కమిటీ సమావేశం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరామ్ నాయక్, అధ్యక్షతన నిర్వహించారుఈ సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె. అనిల్ కుమార్, (ఇంచార్జ్) స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, దిశ కమిటీ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా దిశ కమిటీ చైర్మన్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించడం కోసం అధికారులు పనిచేయాలని సూచించారు. అనంతరం వ్యవసాయం, హౌసింగ్, వైద్య ఆరోగ్య, సంక్షేమం, స్టేట్, నేషనల్ హైవే, డీఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సివిల్ సప్లై, ఎంపీ, డి.ఎం.ఎఫ్.టి ల్యాండ్స్ మార్కెటింగ్, విద్యా శాఖ, పశు వైద్య, పశుసంవర్ధక, సెరికల్చర్, హార్టికల్చర్, ఉపాధి కల్పనా, పంచాయతీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి, సంక్షేమ శాఖలు, మైన్స్ అండ్ జియోలజీ, కార్మిక, సర్వే ల్యాండ్ రికార్డ్స్, పరిశ్రమలు, ప్రీ - మెట్రిక్/ పోస్ట్ మెట్రిక్, ఎం. సి. ఎం, ఉపకార వేతనాలు, యూత్, స్పోర్ట్స్, వాతావరణ, బిఎస్ఎన్ఎల్, మత్స్య శాఖ, రెడ్కో, పోస్టల్, బ్యాంక్స్, పురపాలక సంఘాలు (మున్సిపల్) మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు, కేసముద్రం, రోడ్లు, భవనాలు రహదారి, గ్రంథాలయం, జిల్లా ప్రధాన హాస్పిటల్, కామన్ సర్వీస్ సెంటర్, తదితర (90) అంశాలపై సుదీర్ఘ సమయం సమావేశం జరిగింది. మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే నిర్వహించబడుతున్న అంతర్గత పట్టణ అభివృద్ధి పనులను వేగం పెంచాలని సూచించారు. యూరియా కొరత లేకుండా, బుకింగ్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రతీ కేంద్రం వద్ద ఒక వాలెంటీర్ ను నియామకం చేస్తున్నామని, గడ్డి మందు వాడకం వలన వ్యాధులు వస్తున్నాయని, అలాగే (ప్యారకర్పస్ గడ్డి మందు) ను బ్యాన్ చేయడం జరిగిందన్నారు, సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులకు పంట మార్పిడి విధానంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ, డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సౌకర్యాలు వసతులు కల్పించాలని, జిల్లాలో హెచ్ఐవి, టిబి, షుగర్, తలసేమియా తదితర వ్యాధుల నివారణ చర్యలు తీసుకోవాలని వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాలో అర్హులైన అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించాలని, మంజూరు అయిన ఇండ్ల విషయంలో అధికారులు వేగంగా పూర్తి చేయాలి అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లల పౌష్టికాహారం అందించాలని, పాత, నూతన భవనాలు స్థితిగతులను పరిశీలించాలని, పక్కా ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలన్నారు, రైల్వే లైన్లో వెంబడి అవసరం ఉన్నచోట అండర్ పాసులు, ఆర్వోబిలు నిర్మాణం కోసం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలియపరచాలన్నారు, కేంద్రం నుండి వచ్చే నిధుల సమీకరణ కోసం ముఖ్యమంత్రి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని జిల్లా అభివృద్ధి కోసం అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ వాటిపై అవగాహన కల్పించడం కోసం అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కొత్త చట్టం ప్రకారం జిల్లాలో షెడ్యూల్ ప్రకారం పథకాలను అమలు చేయాలని, ఇరిగేషన్ పరిధిలో ఉన్నటువంటి పెండింగ్ పనులను మైనర్ రిపేరు పనులను త్వరగా పూర్తి చేయాలని వర్షాకాలం నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, విద్యాశాఖ సంబంధించి పిల్లలకు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ అమలు చేయాలని గతంలో మాదిరిగానే జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని, మైనింగ్ విభాగానికి సంబంధించి నిబంధనలు ప్రకారం నడుచుకోవాలని సూచించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు ప్రై మినిస్టర్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం, పీఎం ఎఫ్ఎంఈ, డిస్ట్రిక్ ఇండస్ట్రియల్ సెంటర్ స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ పథకాన్ని అమలు చేయడం కోసం క్షేత్రస్థాయిలో ప్రణాళికల రూపొందించాలని అన్నారు. విద్యుత్ శాఖ ద్వారా జిల్లాలో పాత వంగిపోయిన రైట్ విద్యుత్ లైన్లను సరిచేయాలని, తగినంత సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు, రోడ్లు భవనాల శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తగు చర్యలు నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు, నేషనల్ హైవే, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ల ద్వారా జిల్లాలోని కొనసాగుతున్న రోడ్లు పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో నిబద్ధతతో పనిచేయడం జరుగుతుందని, యూరియా ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నానో యూరియా వాడకం పై స్వయం సహాయక బృందాల చేత డ్రోన్ ఏర్పాట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పంట మార్పిడి విధానం, పై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, క్లస్టర్ల వారీగా విభజించి ఆయిల్ ఫామ్, ఇతర వాణిజ్య పంటలు, పండ్ల పంటలు, రైతులకు అధిక లాభాలు చేకూరే పంటల వైపు మొగ్గు చూపే విధంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు సూచనలు జారీ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సభ్యులు అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వకంగా సమగ్ర నివేదిక తమకు సమర్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, అన్ని ఎజెండా అంశాలకు సంబంధించి మినిట్స్ ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకొని ముందుకు సాగుతామని పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ విప్ లకు వివరించారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, దిశ కమిటీ సభ్యులు లాలునాయక్, కిషన్ రాజపుత్, బాబురావు, ఎం. గీతరెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్లు మహబూబాబాద్ గుగులోతు జ్యోతి, డోర్నకల్ రాజకుమారి, కేసముద్రం బానోతు సునీత, మరిపెడ ప్రగతీ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

బుధవారం । 8 । జూలై । 2026

# వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలింత మృతి..

## బంధువుల ఆరోపణ



తొలి సమయం పెబ్బేరు జులై 7

వైద్యుల నిర్లక్ష్యం వల్లే బాలింత మృతి చెందిందని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆందోళన చేసిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీలో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏటిగడ్డ శాఖాపూర్ గ్రామానికి చెందిన ఇమామ్బాబ్కు సాబెరా బేగం(35)తో 16 ఏళ్ల క్రితం వివాహం కాగా.. పెబ్బేరు పట్టణంలోని జనని హాస్పిటల్లో ఐవీఎఫ్ ద్వారా ప్రెగ్నెన్సీ కన్ఫర్మ్ అయింది. చాలా జాగ్రత్తగా కాన్పు అయ్యే దాకా డాక్టర్ల సలహాలు పాటించారు. హైరిస్క్ పేషంట్ కనుక అన్ని జాగ్రత్తలు పాటించాలని రెగ్యూలర్ చెకప్ లు కూడా చేయించారు. జూన్ 28న సాబెరా బేగంకు బ్లీడింగ్ కావడంతో హాస్పిటల్లో చేర్పించారు. డా. ప్రియాంక రెడ్డి ఆమెకు సిజేరియన్ చేయగా.. కవల(పాప, బాబు) పిల్లలు జన్మించారు. వారికి శ్వాస సమస్య ఉండటంతో మహబూబ్నగర్లోని సుశృత హాస్పిటల్ లో ఐసీయూలో ఉంచారు. ప్రస్తుతం పిల్లల ఆరోగ్యం నిలకడగానే ఉంది. అయితే పెబ్బేరులో చికిత్స తీసుకుంటున్న సాబెరా బేగంకు పొటాషియం తక్కువ కావడంతో ఇక్కడి డాక్లర్లు మహబూబ్నగర్కు రెఫర్ చేశారు. అక్కడి డాక్టర్లు నిమ్స్కు రెఫర్ చేయడంతో అక్కడ అడ్మిట్ కావాలంటే 24 గటంలు పడుతుందని.. మహబూబ్నగరల్లోని నవోదయ హాస్పిటల్కు తీసెకెళ్లమని పెబ్బేరు డాక్టర్ జయచంద్రా రెడ్డి తెలపడంతో వారు అక్కడ జాయిన్ చేశారు. అక్కడ స్కానింగ్ చేయగా గర్భసంచి వద్ద వేసిన కుట్లు తొలగించకుండా కడుపునకు కుట్లు వేయడం.. లోపల మాయను తొలగించకుండా కుట్లు వేయడంతో ఈ సమస్య ఏర్పడినట్లు తెలిసింది. వెంటనే అక్కడి డాక్టర్లు లోపల మాయను తొలగించి క్లీన్ కుట్లు వేయడంతో రెండ్రోజులు చికిత్స పొందుతూ సోమవారం రాత్రి సాబెరా బేగం చనిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అంతా కలిసి పెబ్బేరులో హాస్పిటల్ వద్దకు డెడ్బాడీని తీసుకువచ్చి ఆందోళన చేశారు. పెద్ద మనుషులు పంచాయతీ పెట్టి హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి నష్టపరిహారం ఇప్పించడంతో ఆందళన సద్దుమణిగింది. ఈ విషయమై హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్లు ప్రియాంక, జయచంద్రా రెడ్డిలను వివరణ కోరగా.. ఆమెకు ఐవీఎఫ్ ద్వారా ప్రెగ్నెన్సీ కన్ఫర్మ్ అయింది. సిజేరియన్ సమయంలో ఆమెకు ట్విన్స్ జన్మించారు. కనుక ఇది హైరిస్క్ కేసుగా పరిగణించి మా వంతు ట్రీట్మెంట్ అందజేశాం. ట్విన్స్ ప్రెగ్నెన్సీ కాంప్లికేషన్స్ వల్ల ఆమెకు బ్లీడింగ్ సమస్య ఏర్పడి ప్రసవం అయ్యాక పొటాషియం తగ్గింది. ఆ ట్రీట్మెంట్ ఇక్కడ అందుబాటులో లేనందువల్ల మహబూబ్నగర్కు రెఫర్ చేశాం. అక్కడ వాళ్లు నిమ్స్కు రెఫర్ చేస్తే మానవతా దృక్పథంతో ఆలోచన చేసి అడ్మిట్కు ఇబ్బందులు తలెత్తుతాయని నవోదయకు మేమే రెఫర్ చేశాం.. అక్కడ రెండు రోజులు ట్రీట్మెంట్ తీసుకున్నారు. మంచిగానే ఉన్నారు. మూడో రోజు చనిపోయింది. ఇందులో మా తప్పు లేదని వారు చెప్పారు.

# దగ్గుల మల్లయ్యకు యాదవ సంఘం నాయకుల నివాళి



తొలి సమయం, ఇల్లందు;జులై, 07:

ఇల్లందు పట్టణంలోని స్టేషన్ బస్తీలో మృతిచెందిన దగ్గుల మల్లయ్య భౌతికకాయాన్ని ఇల్లందు యాదవ సంఘం పట్టణ కమిటీ నాయకులు మంగళవారం సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుమారుడు దగ్గుల లింగయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం పట్టణ కమిటీ నాయకులు మేకల మల్లేష్, భయ్యా వరప్రసాద్, వంగపండ్ల నాగరాజు, కాలసాని శ్రీనివాస్, పెరుగు కోటేశ్వరరావు, నిమ్మల రాములు, పెరుమాళ్ల శ్రీనివాస్, మద్ది మల్లేష్, సింగం రాజు, ఈర్ల శ్రీను, మద్ది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైశాఖపూర్ జడ్పిహెచ్ఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఇఓ



తొలి సమయం పెబ్బేరు జులై 7

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వై శాఖపూర్ పెబ్బేరు మండలంను గౌరవ డిఈఓ యాదయ్య గారు మరియు ట్రైనీ ఆర్డిఓ మేడం గారు అకస్మికంగా సందర్శించడం జరిగింది. పాఠశాలలో నిర్మాణంలో ఉన్న కాంపౌండ్ మరియు రూమ్ లను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా 9వ తరగతి విద్యార్థుల దగ్గర ఇంటరాక్ట్ అయి వాళ్లను పలు సబ్జెక్టులలో ప్రశ్నలు వేసి అభ్యసన సామర్థ్యాలు పరిశీలించడం జరిగింది. అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త గురించి కూడా విద్యార్థులకు వివరించడం జరిగింది. ప్లాస్టిక్ పదార్థాలను వాడకుండా పాఠశాల పరిసరాలను, ఇంటి పరిసరాలను, గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది. పదో తరగతి విద్యార్థులకు మాథ్స్ మీద బాగా పట్టు సంపాదించి మంచి మార్కులు సాధించాలని ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. ఫిజికల్ సైన్స్ మీద కూడా బాగా పట్టు సాధిస్తే ఇంటర్మీడియట్ తర్వాత పోటీ పరీక్షలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని చెప్పి వివరించడం జరిగింది. పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందించాలి

- జిల్లా అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి

దిశ కమిటీ చైర్మన్, పార్లమెంటు సభ్యుడు పోరిక బలరామ్ నాయక్

అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి, అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్పంట మార్పిడి, స్వయం సహాయక బృందాల చేత డ్రోన్ల ద్వారా నానో యూరియాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ, నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలుజిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్




తొలి సమయం మహబూబాబాద్ జులై 7

మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో దిశ కమిటీ సమావేశం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరామ్ నాయక్, అధ్యక్షతన నిర్వహించారుఈ సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె.అనిల్ కుమార్,(ఇంచార్జ్) స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, దిశ కమిటీ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా దిశ కమిటీ చైర్మన్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించడం కోసం అధికారులు పనిచేయాలని సూచించారు. అనంతరం వ్యవసాయం, హౌసింగ్, వైద్య ఆరోగ్య, సంక్షేమం, స్టేట్, నేషనల్ హైవే, డీఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సివిల్ సప్లై, ఎంపీ, డి.ఎం.ఎఫ్.టి ల్యాండ్స్ మార్కెటింగ్, విద్యా శాఖ, పశు వైద్య, పశుసంవర్ధక, సెరికల్చర్, హార్టికల్చర్, ఉపాధి కల్పనా, పంచాయతీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి, సంక్షేమ శాఖలు, మైన్స్ అండ్ జియోలజీ, కార్మిక, సర్వే ల్యాండ్ రికార్డ్స్, పరిశ్రమలు, ప్రీ – మెట్రిక్/ పోస్ట్ మెట్రిక్, ఎం. సి. ఎం, ఉపకార వేతనాలు, యూత్,స్పోర్ట్స్, వాతావరణ, బిఎస్ఎన్ఎల్, మత్స్య శాఖ, రెడ్కో, పోస్టల్, బ్యాంక్స్, పురపాలక సంఘాలు (మున్సిపల్) మహబూబాబాద్, మరిపెడ, డోర్నకల్, తొర్రూరు, కేసముద్రం, రోడ్లు, భవనాలు రహదారి, గ్రంథాలయం, జిల్లా ప్రధాన హాస్పిటల్, కామన్ సర్వీస్ సెంటర్, తదితర (90) అంశాలపై సుదీర్ఘ సమయం సమావేశం జరిగింది. దిశా కమిటీ చైర్మన్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూమహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే నిర్వహించబడుతున్న అంతర్గత పట్టణ అభివృద్ధి పనులను వేగం పెంచాలని సూచించారు. యూరియా కొరత లేకుండా, బుకింగ్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రతీ కేంద్రం వద్ద ఒక వాలెంటీర్ ను నియామకం చేస్తున్నామని, గడ్డి మందు వాడకం వలన వ్యాధులు వస్తున్నాయని, అలాగే (ప్యారకర్వస్ గడ్డి మందు) ను బ్యాన్ చేయడం జరిగిందన్నారు, సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులకు పంట మార్పిడి విధానంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ, డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని సౌకర్యాలు వసతులు కల్పించాలని, జిల్లాలో హెచ్ఐవి, టిబి, షుగర్, తలసేమియా తదితర వ్యాధుల నివారణ చర్యలు తీసుకోవాలని వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాలో అర్హులైన అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించాలని, మంజూరు అయిన ఇండ్ల విషయంలో అధికారులు వేగంగా పూర్తి చేయాలి అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లల పౌష్టికాహారం అందించాలని, పాత, నూతన భవనాలు స్థితిగతులను పరిశీలించాలని, పక్కా ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలన్నారు, రైల్వే లైన్లో వెంబడి అవసరం ఉన్నచోట అండర్ పాసులు, ఆర్వోబిలు నిర్మాణం కోసం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలియపరచాలన్నారు, కేంద్రం నుండి వచ్చే నిధుల సమీకరణ కోసం ముఖ్యమంత్రి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని జిల్లా అభివృద్ధి కోసం అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ వాటిపై అవగాహన కల్పించడం కోసం అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కొత్త చట్టం ప్రకారం జిల్లాలో షెడ్యూల్ ప్రకారం పథకాలను అమలు చేయాలని, ఇరిగేషన్ పరిధిలో ఉన్నటువంటి పెండింగ్ పనులను మైనర్ రిపేరు పనులను త్వరగా పూర్తి చేయాలని వర్షాకాలం నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, విద్యాశాఖ సంబంధించి పిల్లలకు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ అమలు చేయాలని గతంలో మాదిరిగానే జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని, మైనింగ్ విభాగానికి సంబంధించి నిబంధనలు ప్రకారం నడుచుకోవాలని సూచించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు ప్రై మినిస్టర్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం, పీఎం ఎఫ్ఎంఈ, డిస్టిక్ ఇండస్ట్రియల్ సెంటర్ స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ పథకాన్ని అమలు చేయడం కోసం క్షేత్రస్థాయిలో ప్రణాళికల రూపొందించాలని అన్నారు. విద్యుత్ శాఖ ద్వారా జిల్లాలో పాత వంగిపోయిన రైట్ విద్యుత్ లైన్లను సరిచేయాలని, తగినంత సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు, రోడ్లు భవనాల శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తగు చర్యలు నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు, నేషనల్ హైవే, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ల ద్వారా జిల్లాలోని కొనసాగుతున్న రోడ్లు పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో నిబద్ధతతో పనిచేయడం జరుగుతుందని, యూరియా ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నానో యూరియా వాడకం పై స్వయం సహాయక బృందాల చేత డ్రోన్ ఏర్పాట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పంట మార్పిడి విధానం, పై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, క్లస్టర్ల వారీగా విభజించి ఆయిల్ ఫామ్, ఇతర వాణిజ్య పంటలు, పండ్ల పంటలు, రైతులకు అధిక లాభాలు చేకూరే పంటల వైపు మొగ్గు చూపే విధంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు సూచనలు జారీ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సభ్యులు అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వకంగా సమగ్ర నివేదిక తమకు సమర్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, అన్ని ఎజెండా అంశాలకు సంబంధించి మినిట్స్ ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకొని ముందుకు సాగుతామని పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ విప్ లకు వివరించారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, దిశ కమిటీ సభ్యులు లాలునాయక్, కిషన్ రాజపుత్, బాబురావు,ఎం.గీతరెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్లు మహబూబాబాద్ గుగులోతు జ్యోతి, డోర్నకల్ రాజకుమారి, కేసముద్రం బానోతు సునీత, మరిపెడ ప్రగతీ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.